

బాగారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# బాగారెడ్డి సేవలు అభినందనీయం

**ఎమ్మెల్యే మాణిక్‌రావు**

కోహీర్, జూన్ 3 : జహీరాబాద్ ఎమ్మెల్యేగా, మెదక్ ఎంపీగా, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాగారెడ్డి ప్రజలకు చేసిన సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన బాగారెడ్డి 20వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండప్ప, భాస్కర్, వెంకటేశం, నర్సింహా గౌడ్, ప్రభుపాటిల్ పాల్గొన్నారు.

# పాలిసెట్‌లో ఉత్తమ ర్యాంకులు

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 3 : పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్ ఫరీక్షా ఫలితాల్లో ఎంపీసీ, ఎంబైపీసీ గ్రూపుల్లో ముగ్గురు విద్యార్థుల చొప్పున ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఎంపీసీ విభాగంలో సంగారెడ్డి మంజీర నగర్‌కు చెందిన వడ్ల అనూష 207వ ర్యాంకు సాధించగా, శాంతినగర్‌కు చెందిన హరిచంద్ర వాహినీ 459వ ర్యాంకు, మల్చెల్మకు చెందిన కుమ్మరి ప్రణీత్ 465వ ర్యాంకు సాధించారు. ఎంబైపీసీ విభాగంలో సంగారెడ్డి శాంతినగర్‌కు చెందిన హరిచంద్ర వాహినీ 279వ ర్యాంకు సాధించగా, సంగారెడ్డి శివాజీ నగర్‌కు చెందిన గాండ్ల నవ్యశ్రీ 362వ ర్యాంకు, చిల్వెర్‌కు చెందిన పెద్దగొల్ల మహేశ్వరి 389వ ర్యాంకు సాధించారని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసులు తెలిపారు.

# గీతం అధ్యాపకుడికి ఇన్నోవేటివ్ అవార్డు



డాక్టర్ అక్తర్ ఖాన్

పటాన్‌చెరు, జూన్ 3: హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్‌కు ఇన్నోవేటివ్ ప్రొఫెసర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు-2024 అందుకున్నారు. న్యూఢిల్లీలోని ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ (ఎంఎస్ఎంఈ సంస్థ) ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును అక్తర్‌ఖాన్‌కు ఇచ్చి సన్మానించినట్లు ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి. హిమబిందు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరించారు. ఈ గుర్తింపు ఏరోస్పేస్ ఇంజినీరింగ్ రంగంలో డాక్టర్ ఖాన్ వినూత్న పరిశోధనలకు లభించిందన్నారు. ఈ సందర్భంగా అక్తర్‌ఖాన్‌ను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి రానుశాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ సీతారామయ్య తదితరులు అభినందించినట్టు తెలిపారు.

# జాతీయ పతాక నియమావళి ఉల్లంఘన



ఝరాసంగం, జూన్ 3 : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆయా శాఖలకు చెందిన అధికారులు ఆవిష్కరించారు. మండల పరిధిలోని కప్పాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. జాతీయ పతాక నియమావళి ప్రకారం సూర్యాస్తమయం లోపు జాతీయ పతాకాన్ని దింపి భద్రపర్చాలి. ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో సోమవారం మధ్యాహ్నం వరకు తీయలేదు. నిర్లక్ష్యం వహించిన సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



తెల్లాపూర్‌లో గద్దర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గద్దర్ కూతురు వెన్నెల, కౌన్సిలర్ భరత్‌కుమార్, సత్తయ్య

రామచంద్రాపురం, జూన్ 3 : తెల్లాపూర్‌లోని ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహం ప్రాంగణంలో తెలంగాణ అవతరణ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. కార్మిక నాయకుడు, గద్దర్ గళం ఫౌండర్ చైర్మన్ కొల్లూరి సత్తయ్య, కౌన్సిలర్ కొల్లూరి భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గద్దర్ కూతురు వెన్నెల, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భంగ్యాభూక్యా, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత పసునూరి రవీందర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు గద్దర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నాయక్ వాడి కృష, బీఎస్పీ నాయకులు బాలయ్య, ఆస్క్ ఫౌండేషన్ డైరెక్టర్ బాలబోయిన సుదర్శన్, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కేసీఆర్ పాలనే కావాలి

- ప్రపంచం తెలంగాణ వైపు చూసేలా అభివృద్ధి చేశాం
- కాంగ్రెస్ వచ్చింది కరెంటు కష్టాలు తెచ్చింది
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- ముగిసిన దశాబ్ది వేడుకలు



కందిలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




దశాబ్ది వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, స్టేజిపై ఎమ్మెల్యేలు, తదితరులు

సంగారెడ్డి, జూన్ 3 : ఉద్యమాలతో సాధించిన తెలంగాణ వైపు ప్రపంచ దేశాలు చూసేలా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన పథకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడంతో ప్రపంచానికే ఆదర్శంగా నిలిపారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తయిన సందర్భంగా మూడు రోజులు వేడుకలు నిర్వహించి, సోమవారం ముగింపు కార్యక్రమాన్ని కంది మండల కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మళ్లీ కేసీఆర్ పాలనే రావాలని ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే అఖండ మెజార్టీతో బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చి మళ్లీ కరెంటు కష్టాలు తెచ్చిందని శాపనార్థాలు పెడుతూ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందన్నారు. అంతకుముందు పట్టణంలోని కలెక్టరేట్ ముందున్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, కోనింటి మానిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు చంటి క్రాంతి కిరణ్, భూపాల్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, తదితరులు



తెలంగాణ ఉద్యమకారులకు సన్మానించిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు

# ఎర్రారంలో 8 ఇండ్లలో చోరీ



వివరాలు సేకరిస్తున్న పోలీసులు, క్లూస్ టీం

అందోల్, జూన్ 3 : గుర్తు తెలియని వ్యక్తులు కొందరు తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో వరుసగా 8 ఇండ్లల్లో చోరీకి పాల్పడిన ఘటన మండల పరిధిలోని ఎర్రారంలో సోమవారం జరిగింది. ఎస్సై అరుకుమార్‌గౌడ్ తెలిపిన వివరాలు.. తాళాలు వేసి పలు పనుల నిమిత్తం వేరే గ్రామాలకు వెళ్లిన ఇండ్ల తాళాలు పగులగొట్టి బీరువాల్లో నుంచి బంగారం, నగదును ఎత్తుకెళ్లారని ఎస్సై అరుకుమార్‌గౌడ్ తెలిపారు. గ్రామానికి చెందిన ఎరుకల లక్ష్మయ్య ఇంట్లో రూ. 1.80 లక్షల నగదు, ఒకటిన్నర తులాల బంగారం, బోయిని పెంటయ్య ఇంట్లో రూ. 11వేల నగదు, ఐదున్నర తులాల బంగారం, 30తులాల వెండి. వడ్ల పార్వతమ్మ ఇంట్లో నాలుగున్నర తులాల బంగారం, రూ. 40వేల నగదు. శివచందర్‌రెడ్డి ఇంట్లో రూ. 25వేల నగదు, ఈర్లగల్ల లక్ష్మి ఇంట్లో వెండి కడియాలు, చాకలి పోచమ్మ, తలారి బాగమ్మ, బ్యాగరి అనంత్‌రావు ఇంట్లో కొంత నగదు, కొన్ని విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారని తెలిపారు. వీరందరూ బంధువుల ఇండ్లలో జరిగే శుభకార్యాలు, వివిధ పనుల నిమిత్తం ఇంటికి తాళాలు వేసి వెళ్లిన వారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. జోగిపేట సీఐ అనిల్‌కుమార్, క్లూస్ టీం అధికారులు చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించి వివరాలు సేకరించారు.

# పంచాయతీ కార్యదర్శులు ఎక్కడా?



జీర్లపల్లి పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి ఉన్న దృశ్యం

ఝరాసంగం, జూన్ 3: మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణపై నిర్లక్ష్యంగా వహిస్తున్నారు. సోమవారం నమస్తే తెలంగాణ ప్రతినిధులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించగా మండలంలోని కుప్పానగర్, తుమ్మన్‌పల్లి, కప్పాడ్, జీర్లపల్లి, బోరేగావ్, బోప్పపల్లి తదితర గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యాలయాలను పరిశీలించారు. ఆయా కార్యాలయాలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తాళాలు వేసి ఉన్నాయి. వివిధ పనుల నిమిత్తం పంచాయతీ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కార్యదర్శులు అందుబాటులో లేకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు.

**చర్యలు తీసుకుంటాం**

గ్రామాల్లో విధి నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమాచారాన్ని సేకరించి తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సుధాకర్ పేర్కొన్నారు. అందులో కొందరు పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు విధులకు హాజరయ్యారన్నారు. బుధవారం కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేసి వారికి తగు సూచనలు చేస్తామని తెలిపారు.

# కృష్ణానంద ఆశ్రమంలో రుద్రాభిషేకాలు



మాధవానందసరస్వతి పర్యవేక్షణలో భక్తుల సామూహిక రుద్రాభిషేకాలు

గుమ్మడిదల, జూన్ 3 : మండలంలోని కృష్ణానంద ఆశ్రమ వార్షికోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. సోమవారం ఆశ్రమంలో తోగుట పీఠాధిపతి గురుమాధవానంద సరస్వతి పర్యవేక్షణలో సామూహిక రుద్రాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మికచింతనతో ప్రశాంతత చేకూరుస్తుందన్నారు.



ఇంటింటికీ డీసీసీబీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎఫ్‌వో రాజ్‌కుమార్

## బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

సదాశివపేట, జూన్ 3 : గ్రామీణులు, రైతులు డీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రాజ్‌కుమార్ కోరారు. సోమవారం పట్టణంలోని స్థానిక బ్యాంకు ఆవరణలో ఇంటింటికీ బ్యాంకు డిపాజిట్ సేకరణకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సహకార బచ్‌పన్ భరోసా డిపాజిట్ పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహకార బ్యాంకు మేనేజర్ శ్రీశైల, క్యాషియర్ లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## పనుల్లో వేగం పెంచాలి

సదాశివపేట, జూన్ 3: అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంఈవో శంకర్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని పెద్దాపూర్, ముబారక్‌పూర్-బి ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సమియోద్దిన్, సీఆర్పీ రాజేశ్ పాల్గొన్నారు.

## ఆజాద్ పరిశ్రమపై కేసు

జిన్నారం, జూన్ 3 : మంగంపేటలోని ప్రభుత్వ డంపింగ్‌యార్డును ధ్వంసం చేయడంతో పాటు అందు కోసం కేటాయించిన ఎకరా స్థలాన్ని, డంపింగ్‌యార్డును ఆక్రమించిన ఆజాద్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమపై జిన్నారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఘటనపై నమస్తే తెలంగాణలో 'పక్కనేశారు' శీర్షికన కథనం వచ్చింది. మండల సభలో డంపింగ్ యార్డు ఆక్రమణపై సభ్యుల ప్రస్తావన, పత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగంపేట పంచాయతీ కార్యదర్శి శ్రీలత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై విజయ్‌రావు ఆజాద్ ఇంజినీరింగ్ ప్రైవేటు పరిశ్రమపై కేసు నమోదు చేశారు.

# క్షయ నివారణకు ప్రత్యేక క్యాంపులు



క్షయ నివారణపై అవగాహన కల్పిస్తున్న జిల్లా శాఖ అధికారి రాజేశ్వరి, వైద్య సిబ్బంది

- పోస్కో పరిశ్రమలో 11మంది అనుమానితులు
- క్షయ నివారణ జిల్లా శాఖ అధికారి రాజేశ్వరి

పటాన్‌చెరు, జూన్ 3 : క్షయ నివారణకు పరిశ్రమల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని క్షయ నివారణ జిల్లా శాఖ అధికారి రాజేశ్వరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాశమైలారం పారిశ్రామికవాడలోని పోస్కో ఇండియా, పూణే ప్రాసెసింగ్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో క్షయ వ్యాధిపై అవగాహనతో పాటు ఉచిత ఛాతి ఎక్స్‌రే పరీక్షా శిబిరాన్ని క్షయ నిర్మూలన శాఖ సిబ్బంది, టీబీ అలర్ట్ ఇండియాలు ఏర్పాటు చేశాయి. 78 మంది కార్మికులకు డాక్టర్ల బృందం పరీక్షలు నిర్వహించింది. వీరిలో 11మందిని అనుమానితులుగా గుర్తించారని వైద్య బృందం తెలిపింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనుమానిత కార్మికులు, పరిశ్రమ సిబ్బంది తెమడను పరీక్షల కోసం పటాన్‌చెరు ఏరియా దవాఖానకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుజాత, సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ దేవేందర్ రాజ్, టీబీ అలర్ట్ ప్రతినిధులు డిస్టిక్ ఫీల్డ్ ఆఫీసర్స్ కృష్ణ, శ్రీకాంత్, పరిశ్రమ హెచ్‌ఆర్ మేనేజర్ అమిత్ బోర్స్, సంతోశీకుమారి సాహూ, ఏఎన్‌ఎం శారద, మాధవి పాల్గొన్నారు.

# ఎంపీవో వర్సెస్ కార్యదర్శులు

- నిధుల గోల్‌మాల్‌పై పరస్పర ఆరోపణలు
- ఎంపీవోపై ఎంపీడీవోకు కార్యదర్శుల ఫిర్యాదు
- డీపీవో, కలెక్టర్ దృష్టికి చేరిన పంచాయితీ
- హాట్ టాఫిక్‌గా మారిన నిధుల గోల్‌మాల్ అంశం



ఎంపీవో సౌజన్య పై ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న కార్యదర్శులు

అందోల్, జూన్ 3 : గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ బూతుల నిర్వహణకు వచ్చిన నిధుల చెల్లింపుల్లో కార్యదర్శులు- ఎంపీవోకు మధ్య ముదిరిన పంచాయితీ ఫిర్యాదుల వరకు వెళ్లింది. ఈ పంచాయితీ డీపీవోతో పాటు కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో నిధుల గోల్‌మాల్ అంశం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రామాల్లో పోలింగ్ బూతుల నిర్వహణకు (ఎన్నికల సిబ్బంది ఖర్చు) కార్యదర్శులు వారి సొంత డబ్బులు వెచ్చించారు. కేంద్రంలోని సిబ్బందికి భోజనాలు, దివ్యాంగులకు వాహన సదుపాయం తదితర ఏర్పాట్ల కోసం రూ.3వేలు సొంత నిధులు ఖర్చు చేసినట్లు కార్యదర్శులు తెలిపారు. మండలంలో మొత్తం 39 పోలింగ్ కేంద్రాలుండగా ఒక్కో కేంద్రానికి రూ.3 వేల చొప్పున ఖర్చు చేయగా ఆ మొత్తం రూ. లక్షా 80 వేలు ఎన్నికలు ముగిసిన తర్వాత రెవెన్యూ అధికారుల నుంచి ఎంపీవో డ్రా చేసుకున్నారు. ఈ డబ్బులు కార్యదర్శులకు ఇవ్వాల్సి ఉండగా ఎంపీవో వారికి ఇవ్వకుండా తన వద్దే పెట్టుకున్నారు. ఈ విషయమై పలుమార్లు కార్యదర్శులు ఎంపీవోను అడుగగా ఆ డబ్బుల గురించి అడగొద్దు.. ఏమైనా ఉంటే మీ పంచాయతీల్లో చూసుకోవాలంటూ సమాధానం ఇచ్చినట్లు కార్యదర్శులు తెలిపారు. దీంతో విసుగు చెంది సోమవారం మండలంలో పనిచేసే కార్యదర్శులందరూ ఎంపీవో సౌజన్యరావుపై ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. కాగా ఎంపీవో సౌజన్య మాత్రం పంచాయతీల్లో పనుల లెక్కలు సరిగా ఉంచాలని అడుగడంతో కార్యదర్శులు నాపై కక్ష కట్టారంటున్నారు. డాకూర్ పంచాయతీకి నేనే స్పెషల్ ఆఫీసర్‌నని నాకు తెలియకుండా పంచాయతీ కార్యదర్శి పెద్ద మొత్తంలో నిధులు ఇతర గోల్‌మాల్ చేశాడని ఇదేంటని ప్రశ్నిస్తే అందరిని కలుపుకుని నాపై ఫిర్యాదు చేశాడని ఆరోపిస్తున్నారు. ఈ విషయయై ఎంపీడీవో మాట్లాడుతూ ఎంపీవో సౌజన్యపై పంచాయతీ కార్యదర్శులు ఫిర్యాదు చేసిన విషయం జిల్లా పంచాయతీ అధికారితో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

## తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

మనూర్, జూన్ 3 : తాగునీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. అనంతరం అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జూన్‌లో వర్షాలు కురుస్తాయని అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామా ల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఎంపీపీ జయశ్రీమోహన్‌రెడ్డి, ఎంపీడీవో అలివేలు మంగ, సీనియర్ అసిస్టెంట్ వివేకానంద్, ఏఈ అశోక్‌రెడ్డి, ఎపీఎం వం శీకృష్ణ, డాక్టర్ నర్సింగ్‌చౌహాన్, నేతాజీ, ఏపీవో ఇక్బాల్, ఎంటీటీసీ పెంటయ్య, నాయకులు జోజిరెడ్డి, సిధారెడ్డి దొండిరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT ZAHEERABAD**

OS.No. 462 of 2022

Between:

Canara Bank Branch Zaheerabad ... Plaintiff

AND

Jaligiri Rajesh ... Defendant

To,

Sri Jaligiri Rajesh S/o Jaligiri Narsaiah, aged about 37 years, Occ: Business, R/o H.No. 2-4-174/2, Bagareddypally, Zaheerabad town and Mandal, District Sangareddy.

Please take notice that the plaintiff bank, has filed the above suit against you for recovery of Rs. 2,69,482/- The Suit is posted to 13-6-2024 for your appearance. In case of your failure to appear on the above said date in the court said above, either in person or through an advocate to answer the Plaintiffs claim, the matter will be decided exparte.

//BY THE ORDER OF THE COURT//

**Sd/- M/s Digamber Rao Joshi, P. Venkat Ram Reddy, Ramkrishna Joshi** Advocates, H.No. 2-1-181, NGO's Colony, Zaheerabad, Sangareddy Distrct.

# ఘనంగా హరీశ్‌రావు పుట్టిన రోజు వేడుకలు

**మాజీ మంత్రి హరీశ్‌రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సోమవారం పలువురు ప్రముఖులు, బీఆర్‌ఎస్ నాయకులు ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛాలు, పూలమొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో కేక్‌లు కట్ చేసి పంపిణీ చేశారు. దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం హరీశ్‌రావు రాష్ట్రానికి, జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు.**

**- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూన్ 3**



రామచంద్రాపురం: హరీశ్‌రావుకు పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ పుష్పానగేశ్ దంపతులు



కోహీర్: హరీశ్‌రావుకు శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, గాలి అనిల్‌కుమార్



నారాయణఖేడ్: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎండీ మోయిద్‌ఖాన్



హత్నూర: హత్నూరలో వైద్యశిబిరం




కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, గూడెం మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, తదితరులు



గుమ్మడిదల: హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సంతోశ్‌రెడ్డి, తదితరులు



అందోల్: జోగిపేటలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు



బొల్లారం: డిజైర్ సొసైటీలో పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి



వట్‌పల్లి: శుభాకాంక్షలు తెలుపుతున్న మఠం భిక్షపతి



న్యాల్‌కల్: శుభాకాంక్షలు తెలుపుతున్న హద్నూర్ పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్